వైఎస్ఆర్
కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 29 జనవరి 2026

వైభవంగా పుష్పయాగం

తంబళ్లపల్లె జనవరి 28 ప్రభాతవార్త :

మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి తిరుమంజనంతోబాటు వైభవంగా పుష్ప యాగం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారితో బాటు శ్రీదేవి భూదేవి ఉత్సవర్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు తిరుమల నుండి తెప్పించిన పలు రకాల పుష్పాలను అలంకరించారు. ఉదయం స్వామివార్లకు తిరుమంజనం గావించి. తదుపరి పాలు రకాల పుష్పాలను స్వామివారికి అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారి సేవా కార్యక్రమంలో మంగళ వాయిద్యాలు, హరినామ సంకీర్తనలు, గోవింద నామస్మరణతో కార్యక్రమం నిర్విఘ్నంగా సాగింది. ఈ కార్యక్రమంలో వందలాదిగా మహిళలు, భక్తులు హాజరై స్వామివారికి పూజలు నిర్వహించి పుష్ప యాగాన్ని సందర్శించి తరించారు. ఈ కార్యక్రమాన్ని టిటిడి అర్చకులు కృష్ణస్వామి, రమేష్ స్వామి అర్చకుల బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, నగేష్, మురళి మారుమూల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

గ్రూప్ 2 ఫలితాల్లో భూమిరెడ్డి మోక్షజ్ఞ, సుప్రియ ఎంపిక

మైదుకూరు, జనవరి 28, ప్రభాతవార్త:



కడప జిల్లా మైదుకూరు పట్టణ మున్సిపాలిటీ పరిధిలో వెంకటాపురం చెందిన భూమిరెడ్డి మోక్షజ్ఞ, పక్కనే గొల్లపల్లె గ్రామానికి చెందిన భూమిరెడ్డి సుప్రియ బుధవారం వెలువడిన గ్రూప్ 2 ఫలితాలలో విజయం సాధించి ఉద్యోగాలు రావడంతో గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. వ్యవసాయ కుటుంబంలో నుండి పురపాలిక పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన భూమిరెడ్డి మాధవ (ఎస్.ఎల్.వి) కుమారుడు మోక్షజ్ఞ గ్రూప్ 2 కు ఎంపికయ్యారు. వారికి రాయలసీమ జోన్ లో డిప్యూటీ తహసిల్దారుగా ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులతోపాటు స్థానికులు అభినందనలు తెలిపారు. వెంకటాపురం గ్రామం పక్కనే గొల్లపల్లె గ్రామానికి చెందిన భూమిరెడ్డి. వెంకటసుబ్బయ్య కూతురు సుప్రియ జోన్ 4 లో జూనియర్ అసిస్టెంట్ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సిసిఎల్) గ ఎంపికయ్యారు. జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగము సాధించిన సుప్రియను వారి తల్లితండ్రులు, స్థానికులు అభినందించారు. రెండు గ్రామాలలో గ్రూప్2 ఉద్యోగాల్లో విజయం సాధించడంతో సంతోషం వ్యక్తం చేశారు. పలువురు అభినందనలు తెలిపారు.

అన్నమయ్య ప్రాజెక్టుకు పూర్వోదయ నిధులు?

- ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశం
- క్లైమాక్స్‌లో ఫ్లడ్ డిజైన్ పనులు
- చెన్నై ఐఐటి నిపుణులతో చీఫ్ ఇంజనీర్ల చర్చలు
- జల వనరులశాఖ సలహాదారునితో సమావేశం
- గాలేరు నగరి రెండవ దశ పనులకు ఈఏడాదే మోక్షం

మట్టి పనుల దశలోనే గాలేరు నగరి రెండో దశ పనులు

రాజంపేట, జనవరి 28 ప్రభాతవార్త :

వైసిపి హయంలో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ పథకమైన పూర్వోదయ కింద నిధులు మంజూరు చేస్తారా? అలాగే గాలేరు నగిరి దశ రెండవ దశ పనులకు కూడా ఇదే నిధులు కేటాయిస్తారా? లేక రెండు ప్రాజెక్టులను ఫిబ్రవరిలో ప్రవేశపెట్టనున్న 2026 27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో నిధులు కేటాయిస్తారా అన్న విషయం త్వరలో తేలనుంది. ఏది ఏమైనా రాష్ట్రంలో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులలో అన్నమయ్య ప్రాజెక్టు, గాలేరు నగరి రెండవ దశ పనులకు ఈఏడాదే మోక్షం లభించనుండడం జిల్లా రైతాంగానికి సంతోషకరమైన వార్త అని చెప్పవచ్చు. కుటుంబ ప్రభుత్వం 2021 నవంబర్లో పుట్టుక పోయిన అన్నమయ్య ప్రాజెక్టును పునర్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలవనరుల శాఖను ఆదేశించారు. నిర్మాణంకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళవారం జరిగిన సమావేశంలో రాష్ట్రంలో 19 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సీఎం నిర్ణయించిన విషయం తెలిసిందే .ఆ ప్రాజెక్టులలో అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణం పనులతో పాటు గాలేరు నగరి రెండోదశ పనులు కూడా ఉన్నాయి. ఇదిలా ఉండగా అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కీలకమైన నీటి విడుదల డిజైన్ పనులు క్లైమాక్స్కు చేరాయి. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణానికి సంబంధించి నియమించిన నిపుణుల కమిటీకి నేతృత్వం వహిస్తున్న పోలవరం అథారిటీ చైర్మన్ రమేష్ కుమార్, రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారుడు వెంకటేశ్వర్లు, సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్ తో పాటు పాయింటు అధికారులు జిల్లా ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈనెల 9న జరిగిన సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. చెన్నై ఐఐటి ప్రొఫెసర్ల నుంచి ఫ్లడ్ రిలీజ్ డిజైన్ దాదాపు సిద్ధమైనట్లు సమాచారం. ఈ సమాచారం పక్కాగా రాష్ట్ర అధికారులకు అందిన వెంటనే ప్రాజెక్టు నిర్మాణం కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. మరోవైపు అన్నమయ్య ప్రాజెక్టుకు ఇప్పటికే డిపిఆర్ పూర్తయి టెండర్లు కూడా పిలిచి ఉండడం వల్ల పూర్వదయ నిధులను కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికి సంబంధించి అధికారిక సమాచారం ఇంకా వెల్లడి కాలేదు. ఇదిలా ఉండగా 1999లో అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేసేటప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వ పథకమైన సత్వర సాగునీటి పథకం (ఏఐబిపి) కిందనే నిధులను కేటాయించారు. పెండింగ్ ప్రాజెక్టు కింద గాలేరు నగరికి కూడా మోక్షం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వ పథకమైన పూర్వోదయ కింద ఉత్తరాంధ్ర లో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులతో పాటు రాయలసీమ కు సంబంధించిన ప్రాజెక్టులు కూడా చేర్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే పూర్వోదయ కింద విధులు కేటాయించలేని పరిస్థితిలో ఇప్పటికే సీఎం జిల్లా పర్యటనలో అటు అన్నమయ్య ప్రాజెక్టును, ఇటు గాలేరు నగరి కూడా పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన నేపథ్యంలో కొత్త బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని అధికారిక వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. సమీక్షలో కూడా ఇదే విషయాన్ని సీఎం ప్రస్తావించిన విషయాన్ని అధికారులు చెబుతున్నారు.

జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

పులివెందుల ,జనవరి 28, ప్రభాత వార్త :

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పులివెందుల మండలం పరిధిలోని నల్లపు రెడ్డిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌కు చెందిన విద్యార్థిని ఎంపిక కావడం గర్వకారణంగా మారింది. గత నెల ప్రకాశం జిల్లా సింగరాయకొండలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన 9వ తరగతి విద్యార్థిని ఎం. గీత జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన ఎం. గీత ఫిబ్రవరి 1 నుంచి 5వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం బిలాస్పూర్ జిల్లా ఘుమార్విన్‌లో జరగనున్న జాతీయ స్థాయి అండర్-19 బాలికల హ్యాండ్‌బాల్ స్కూల్ గేమ్స్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని గీతను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణమన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజయం మరిన్ని విజయాలకు నాంది కావాలని ఆకాంక్షించారు.

రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను అధిగమించాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

మదనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :

రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ అదాయ లక్ష్యాలను అదిగమించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాకలెక్టర్ పాల్గొని శాఖల వారీగా ఆదాయ సాదన పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదాయం సృష్టించేశాఖలో వనరుల సమంత వినియోగం, క్షేత్రస్థాయి పరిరక్షణ, లక్ష్యసాదనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడకుండా ముందుకు సాగాలన్నారు. ఆదాయాన్ని పెంచడం కోసం అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతినెల సమీక్ష సమావేశం సంబంధిత అధికారులత జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ రెవెన్యూ ఆధాయ శాఖలో వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆదాయం తెచ్చిపెట్టే వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుడా కట్టుదిట్టంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రధానంగా జిల్లాలో రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని అందించే ఎక్సైజ్, వాణిజ్యపన్నులు, మైనింగ్స్, రిజిస్ట్రేషన్, అటవీశాఖ, పంచాయితీరాజ్, మున్సిపల్‌శాఖ, రవాణాశాఖలకు కేటాయించిన వార్షిక ఆదాయ లక్ష్యాలను వందశాతం సాదించడమే కాకుండా అదిగమించే దిశగా అధికారుల కృషి చేయాలన్నారు.

ఆకాశమే హద్దుగా ఎదుగుతున్న అతివలు

-ఎపిపిఎస్సీలో ప్రతిభ చూపిన మహిళలు

చౌడేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త

అవకాశమివ్వాలే కానీ ఆకాశమే హద్దుగా ఎదుగుతామంటున్నారు అతివలు...మనసుపెట్టి పోటీ పడాలే కానీ ఏరంగంలో అయినా రాణిస్తామని తెలుపుతున్నారు...సాధారణంగా పోటీ పరీక్షలంటేనే అందరి వెన్నులో వణుకు పుడుతుంది...ఎలాంటి ఆటంకాలు లేనివారు పరీక్షలకు చక్కగా చదువుకొని హాజరవుతుంటారు...అయితే ఇల్లాలుగా ఇంట్లో భర్త, పిల్లల ఆలనా పాలనా చూసుకొంటూ మరొక వైపు వృత్తి జీవితంలో ఆటు పోట్లను ఎదుర్కొంటూ పోటీ ప్రపంచంలో పరీక్షలు రాసి మరింత మెరుగైన సేవలందించే దిశగా ఇద్దరు మహిళలు (గ్రూఫ్-2(ఎపిపిఎస్సీ)లో ప్రతిభను కనబరాచారు...ఒకరు ఉపాధ్యాయ వృత్తి నుంచి డిప్యూటీ తహశీల్దార్‌గా మరొకరు పంచాయతీ కార్యదర్శి నుంచి ఏకంగా రాష్ట్ర సచివాలయ ఉద్యోగాలను సాధించారు. మండలంలోని పంచాయతీ కేంద్రం చారాలలో సోషియల్ మేడమ్‌గా వున్న కుసుమకుమారి 2018లో ఎపిపిఎస్సీ నిర్వహించిన గ్రూప్-2లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా ఎన్నికయ్యారు. కాటిపేరి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న అశ్వినిలు ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహించిన గ్రూఫ్-2 పరీక్షలు రాశారు. విడుదలైన ఫలితాల్లో కుసుమకుమారి ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో డిప్యూటీ తహశీల్దార్, అశ్విని అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో పరిపాలనా విభాగం నందు సహాయ సెక్షన్ అధికారిణులుగా ఎంపికయ్యారు. గృహిణులు, ఆపై సమాజంలో బాధ్యతాయుతమైన ఉద్యోగాలు చేసుకొంటూ గ్రూఫ్-2 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరచిన ఇద్దరు మహిళలకు పలువురు అభినందులు తెలుపుతున్నారు.

టాయిలెట్స్ సౌకర్యం ఉన్న కోచ్‌లను ఏర్పాటు చేయాలి

రాజుపాళెం, జనవరి 28, ప్రభాతవార్త:

నంద్యాల ప్రొద్దుటూరు మీదుగా రేణిగుంట వరకు నడిచే డెమో రైల్లో టాయిలెట్ సౌకర్యం కోచ్ లను ఏర్పాటు చేయాలని ఉమ్మడి సహదేవరెడ్డి కోరారు. గుంతకల్‌లో డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అధ్యక్షతన బుధవారం జరిగిన రైల్వే డివిజన్ వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో మండల పరిధిలోని కూలూరు గ్రామానికి చెందిన భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షులు, రైతు ప్రతినిధిగా కమిటీ మెంబర్ ఉమ్మడి సహదేవ రెడ్డి పాల్గొని ప్రొద్దుటూరుఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ల లోని పలు సమస్యలను కమిటీ ముందు ఉంచారు. ముఖ్యంగా ప్రొద్దుటూరు, జమ్మలమడుగు లో రైల్వే ప్లాట్ పారం పైన కోచ్ లు ఎక్కడెక్కడ ఆగుతాయో తెలిపే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, ధర్మవరంమచిలీపట్నం రైలు బెంగళూరు వరకు పొడిగించాలని కోరారు. దీంతో పాటు చెన్నై, తిరుపతి వైపు నుంచి వెళ్ళు హైదరాబాద్ రైల్వే సర్వీస్ లను కూడా కొన్నింటిని ఎర్రగుంట్ల ప్రొద్దుటూరు మీదుగా వయా కర్నూలు ఏర్పాటు చేయాలని, దీంతో ప్రయాణికుల సౌకర్యార్థమే కాకుండా రైల్వేకు కూడా మంచి ఆదాయం ఉంటుందని ఆయన కమిటీకి సూచించారు. దీంతో పాటు కిసాన్ రైలు కూడా పునరుద్ధరించి కడప, నంద్యాల జిల్లాల ప్రాంతాల రైతులకు ఉపయోగకరం గా ఉండే రైలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

కడప కార్పొరేషన్‌లో నిధుల కొరత..

కడప మేయర్ పాకా సురేష్ కుమార్..

కడప కార్పొరేషన్ జనవరి 28 ప్రభాతవార్త:

ప్రస్తుత పరిస్థితుల్లో కడప మున్సిపల్ కార్పొరేషన్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుందని, తద్వారా మౌలిక వసతులు కడప నగరంలో ఉంటూ పడ్డాయని కడప నగరపాలక సంస్థ మేయర్ పాకా సురేష్ కుమార్ అన్నారు. క్లబ్ నగర్ పలక సంస్థ కార్యాలయంలో తన చాంబర్లో విలేకరులతో మేయర్ పాకా సురేష్ మాట్లాడుతూ స్టాంప్ డ్యూటీ వాటా కింద నెలకు సుమారు రూ.1.50 కోట్లు చొప్పున 36 నెలలకు గాను రూ.54 కోట్లు నగరపాలక సంస్థకు రావాల్సి ఉన్నది. కానీ బకాయిలు ఇంతవరకు రాలేదని విమర్శించారు. దీని కారణంగా కార్పొరేషన్ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. అమృత్ తాగునీటి సరఫరా పథకానికి మొత్తం రూ.43.92 కోట్లకు గాను రూ.25.93 కోట్లు విడుదలైందని వెల్లడించారు. రూ 17.99 కోట్లు ఇంకా విడుదల కావలసి ఉన్నదని తెలిపారు. కాంట్రాక్టర్లకు చెల్లింపులు సామాగ్రి కొనుగోలు అనుబంధ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. బిపిఎస్, ఎల్ఆర్ఎస్, బిల్డింగ్ ప్లాన్ ఫీజులకు సంబంధించి మొత్తాలు ప్రభుత్వం నుంచి కార్పొరేషన్ కు విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్లాప్ యూజర్ చార్జీలు వసూలు చేయడం లేదని అయితే ఏడాదికి సుమారు రూ. 15 ఓట్లు ఆర్థిక భారం కార్పొరేషన్ పై పడుతుందన్నారు. అలాగే కార్మికులకు జీతాలు చెల్లింపు, విధి దీపాలు, తాగునీటి పంపింగ్ స్టేషన్, ఇతర ఖర్చులకు, మునిసిపల్ సేవలకు సంబంధించి విద్యుత్ బిల్లులు, చెల్లింపులు ఇబ్బందులు ఎదుర్కొంటుందని చెప్పారు. ఎజెండా వచ్చాక జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నాటుబాంబు పేలి పాడావుకు తీవ్ర గాయాలు

చౌడేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త

నాటుబాంబు పేలి పాడావుకు తీవ్ర గాయాలపాలైన సంఘటన బుధవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బాధిత రైతు కథనం మేరకు మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ బుటకపల్లికి చెందిన ఆర్.వెంకట్రమణకు పాడావులున్నాయి. వాటిని గ్రామానికి సమాపంలో గల అడవిలో గుంటిమడుగు వద్దకు మేతకోసం తరలించాడు. అక్కడ పశువు మేస్తుండగా వణ్యప్రాణుల వేట కోసం అమర్చిన నాటుబాంబును కొరికింది. దీంతో బాంబుపేలడంతో పాడావు ముఖం పూర్తిగా కాలి పోయిందని రైతు వాపోయాడు. ఇటీవల కాలంలో అడవిలో జంతువులను వేటాడేందుకు నాటుబాంబులు పెడుతున్నారనీ, వాటివల్ల పాడావులు బలవుతున్నాయిని వెంకట్రమణ తెలిపాడు. పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న తమకు నాటుబాంబుల వల్ల దెబ్బతింటాయని రైతులంటున్నారు. అధికారులు స్పందించి నిఘా ఏర్పాటు చేసి వేటగాళ్ళ నుంచి రక్షించాలని వారు కోరుతున్నారు.

సంపూర్ణత అభియాన్

2.0" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కడప, జనవరి 28 : ప్రభాతవార్త:

ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో భాగంగా ఫిబ్రవరి 2వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న "సంపూర్ణత అభియాన్ 2.0" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో "సంపూర్ణతా అభియాన్ 2.0" కార్యక్రమ ప్రారంభోత్సవ సన్నాహాలు, ఆకాంక్ష జిల్లా, బ్లాకులలో కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సంపూర్ణతా అభియాన్ 2.0" ఫోకస్ ఇండికేటర్లయిన ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం మరియు సంబంధిత రంగాల సేవలలో మెరుగుదల కోసం ఆయా ఇండికేటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో ఆకాంక్ష జిల్లా మరియు ఆకాంక్ష బ్లాకుల స్థాయిలో ఆయా ఇండిక్టేటర్లలో సేవల మెరుగుపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబందిత శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలను తప్పకుండా భాగస్వామ్యం చేయాలన్నారు. గత ఏడాది జిల్లాలో చేపట్టిన "సంపూర్ణతా అభియాన్ 1.0" కార్యక్రమాన్ని నీతీ ఆయోగ్ సూచించిన 1) వైద్యం మరియు ఆరోగ్య రంగంలో ప్రెగ్నన్ట్ ఉమెన్ సమస్యలు 2) బాలింత తల్లుల పోషకాహార సమస్యలు. 3) ఎడ్యుకేషన్ లో మౌలిక సదుపాయలు. 4) వ్యవసాయములో సాయిల్ హెల్త్ కార్డులు పంపిణి. 5) గ్రామీణాభివృద్ధి రంగాలలో SHGS గ్రూపులకు బ్యాంకు రుణాలు అందజేయుట మొదలైన ప్రమాణికాల్లో జిల్లాలో 100!! పైగా ఆకాంక్ష జిల్లాల లక్ష్యాన్ని సంతృప్తి కరంగా అధిగమించగలిగామన్నారు. అదే స్ఫూర్తితో "సంపూర్ణతా అభియాన్ 2.0" కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించేందుకు.. ఆకాంక్ష జిల్లా, బ్లాకులకు కలిపి కడప జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 2వ తేదీన "సంపూర్ణత అభియాన్ 2.0" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభోత్సవం చేసేందుకు ఏర్పాట్లు సన్నద్ధం చేయాలన్నారు. నీతీ ఆయోగ్ చేపట్టిన "సంపూర్ణత అభియాన్ 2.0" ముఖ్య ఉద్దేశ్యం మేరకు 6 అంశాల్లో రానున్న మూడు నెలల కాలంలో (ఫిబ్రవరి 2026 నుండి ఏప్రిల్ 2026 వరకు) 100!! సంతృప్తికర స్థాయిలో జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి హాజరతయ్య, ఏడిపి నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఐసిడిఎస్ పిడి రమాదేవి, నైపుణ్య శిక్షణ జిల్లా కో ఆర్డినేట్ వినీల్ కుమార్, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్ శ్రీకాంత్, జ్యోతిక తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కళ్యాణ వెంకట రమణ స్వామి బ్రహ్మోత్సవాలు

కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలపై భక్తులకు దర్శనం

పులివెందుల , జనవరి 28 , ప్రభాత వార్త :

పులివెందుల పట్టణంలో శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్పవృక్ష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం సర్వభూపాల వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఉదయం నుంచి ఆల యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించగా, అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామి వారి ఉత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పట్టణ పురవీధులలో ఊరేగించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలు, పూలతో సుందరంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. బ్రహ్మోత్సవాలు మరికొన్ని రోజులు కొనసాగనున్న నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందాలని ఆలయ అధికారులు కోరారు.



సర్వ భూపాల వాహనం పై శ్రీవారు....

కల్ప వృక్షం పై శ్రీవారు

భోజనశాలను పరిశీలించిన ఎస్ఈ

దువ్వూరు, జనవరి 28, ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో 40 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న స్మార్ట్ కిచెన్ ను పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ మాదన్న బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ పనులను వేగవంతం చేసే నాణ్యతగా చేయాలని పేర్కొన్నారు. అలాగే నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తే ఇక్కడి నుండి అన్ని పాఠశాలలకు ఇక్కడి నుండి అన్ని పాఠశాలలకు భోజనం పంపేందుకు మార్గం ఏర్పడుతుందని అందువల్ల త్వరగా పూర్తిచేయాలన్నారు. స్మార్ట్ కిచెన్ లో నిర్మిస్తున్న వంటశాల, తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దెయ్యం మధుసూదన్ బాబు, ఏఈ సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

అసాంఘీక కార్యకలాపాలకు డ్రోన్ తో చెక్

మదనపల్లె క్రైమ్, జనవరి 28 ప్రభాతవార్త.

అసాంఘిక కార్యకలాపాలపై అన్నమయ్య జిల్లా పోలీసులు డ్రోన్ కెమెరాతో చెక్ పెట్టనున్నారు. మారుమూల అటవీ ప్రాంతాలు, పొలాల్లో రహస్యంగా కోడి పందాలు, జూదం నిర్వహించే అక్రమార్కుల ఆట కట్టించేందుకు అత్యాధునిక డ్రోన్ నిఘాను ముమ్మరం చేశారు. ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు బుధవారం జిల్లావ్యాప్తంగా డ్రోన్లతో ఆపరేషన్ నిర్వహించారు. సాధారణంగా పోలీసులు చేరుకోలేని దట్టమైన అటవీ ప్రాంతాలు, చెరువులు, కొండ కోనలను అక్రమార్కులు తమ స్థావరాలుగా మార్చుకుని వాహనాల శబ్దం వినిపించగానే తప్పించుకుని పారిపోయేవారు. జూదరుల ఆటకట్టించేందుకు పోలీసులు డ్రోన్లను రంగంలోకి దించారు. ఆకాశం నుంచి నిందితుల కదలికలను, వారి వాహనాలను డ్రోన్లు స్పష్టంగా బంధిస్తున్నాయి. ఈ విజువల్స్ ఆధారంగా పోలీస్ బృందాలు మెరుపు దాడులు చేస్తూ అక్రమార్కులకు చెక్ పెడుతున్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎక్కడ దాక్కున్నా వదిలే ప్రసక్తే లేదన్నారు. డ్రోన్ నిఘా కారణంగా ప్రతి కదలిక రికార్డ్ అవుతుందని, పోలీసులు రావడం చూసి తప్పించుకోవచ్చనే వారి భ్రమలను పటాపంచలు చేస్తూ, సాక్ష్యాధారాలతో సహా పట్టుకుంటాం" అని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా జూదం, కోడి పందాలు లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్

ఘనంగా రైతు సదస్సు నిర్వహణ

మైదుకూరు, జనవరి 28, ప్రభాతవార్త:

మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం వారికి ఉద్యాన కళాశాల అనంతరాజుపేట మరియు శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాల అనంతపురం వారు లెక్కల వారి పల్లె గ్రామంలో రైతు సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన కార్యక్రమాలను ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శన నిర్వహించారు. వాటిని డాక్టర్ కేసు గిరిధర్ కృష్ణ, ప్రొఫెసర్ ఉద్యాన కళాశాల అనంతరాజుపేట నుండి ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ముఖ్య పంటలైన పసుపు, మిరప, అరటిలో రైతులకు ఉన్న సమస్యల గురించి తెలుసుకొని వాటి గురించి తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. కె వి కె సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ ఎం బాలకృష్ణ గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమాలు వివరించారు. విద్యార్థులు చేసే కార్యక్రమాలతో పాటు రైతుల నుంచి సాంప్రదాయ పద్ధతులు పకృతి వ్యవసాయం గురించి సైదురంగా తెలియజేశారు. డాక్టర్ టి విజయనిర్మల పశు విజ్ఞాన విభాగం శాస్త్రవేత్త ఈ కార్యక్రమం గురించి రైతులకు తెలియజేశారు. డాక్టర్ ఎన్ శ్రీ విద్యరాణి విస్తరణ విభాగం శాస్త్రవేత్త రైతులకు జరిగిన కార్యక్రమాల గురించి రైతు సదస్సు నిర్వహణ ముఖ్య ఉద్దేశం చెప్పారు. డాక్టర్ బి ఎన్ కాంతి శ్రీ గృహ విజ్ఞాన శాస్త్రవేత్త పంటలలో చేసే విలువ ఆధారిత పదార్థాల గురించి మాట్లాడడం జరిగింది. డాక్టర్ సురేంద్రబాబు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యాన కళాశాల అనంతరాజుపేట తమ కళాశాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ రామాంజనేయులు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరాయ కళాశాల మాట్లాడుతూ రైతు విజ్ఞాన ప్రదర్శన చాలా బాగా జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. లెక్కల వారి పల్లి రైతులు ఎంపీటీసీ శివ శంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ రెడ్డి, బాల నరసింహారెడ్డి, ఓబులేసు, అభ్యుదయ రైతులు, విద్యార్థులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

నియోజవర్గ పరిపాలన ప్రజలు తెలుసుకోవాలి

మైదుకూరు, జనవరి 28, ప్రభాతవార్త:

నియోజకవర్గ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం తరఫున నిలబడిన పుట్టా సుధాకర్ యాదవ్‌కు ప్రజలు ఎంతో మెజారిటీ ఇచ్చి గెలిపించారు. ప్రజల కోసం ప్రజల అవసరాల కోసం పరిపాలన చేయకుండా నియోజకవర్గ ఎమ్మెల్యే వ్యాపారం కోసం పదవి చేపట్టినట్లు మాజీ ఎమ్మెల్యే ఆరోపించి ఈ విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలని ఆరోపించారు. నెలలో ఒకసారి లేదా రెండవసారి రావడం బిజీ షెడ్యూల్లో భాగంగా మళ్లీ కడప ఎయిర్పోర్ట్ నుండి వెళ్లిపోవడం. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా పట్టణంలో ప్రజల మధ్యన సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని స్థానిక నాయకులకు సమయం ఇవ్వడం లేదని ఆరోపించారు. మండలానికి ఒక ఏజెంట్ ని పెట్టి కలెక్షన్ ఏజెంట్లతో పరిపాలన కొనసాగిస్తున్నాడని ఇప్పటికైనా ప్రజల పరిపాలన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర విశేషం

వేంపల్లె:జనవరి 28:(ప్రభాత వార్త)

దేశాభివృద్ధిలో యువత పాత్ర విశేషమైందని, అందుకు అనుగుణంగా వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ వేదికపై పాల్గొనడం అభినందనీయం అని ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. బుధవారం ఇటీవల జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థుల పట్ల డైరెక్టర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ వేదికల్లో ట్రిపుల్ ఐటీ నుంచి దాదాపు 10 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే దేశ అభివృద్ధికి సంబంధించి విభిన్న అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. విధ్యార్థులు సంకీర్తన రెడ్డి, సత్య మహేంద్ర, దస్తగిరి బాషా, ధనుంజయ, మానస, ఈశ్వర్ రెడ్డి, కాంబగిరి స్వామి, నాగ జ్యోతి, సైనాథ్‌రెడ్డి, ఇర్ఫాన్‌లు వివిధ అంశాలపై ప్రస్తావించారు. ఈ కార్యక్రమాల ద్వారా పాల్గొన్న విధ్యార్థులకు నాయకత్వ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, దేశ నిర్మాణంలో యువత పాత్రపై స్పష్టమైన అవగాహన లభిస్తుందన్నారు.

తెలుగు భాషకు చంద్రగ్రహణం సిగ్గుచేటు

వేంపల్లి: జనవరి 28 (ప్రభాత వార్త)

తెలుగుదేశం పాలనలో రాష్ట్రంలో తెలుగు భాషకు చంద్రగ్రహణం పట్టడం అత్యంత దురదృష్టకరం, శోచనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్. తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. బుధవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం 2019 నవంబర్ 20వ తేదీన పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతూ జీవో 85 జారీ చేసిందన్నారు. ఇది ఒక చారిత్రాత్మకమైన తప్పిదమైన జీవో కాగా ఆ జీవోను ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తూ ఉండడం మరింత దురదృష్టకరం, శోచనీయం అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే మధురమైన మన మాతృభాష తెలుగు భాష అనతి కాలములోనే మృతభాషగా మారుతుందన్నారు. దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్లో తెలుగు భాషకు ఈ దుస్థితి రావడం విడ్డూరం. విద్యా హక్కు చట్టం,జాతీయ విద్యా విధానం, భారత రాజ్యాంగంలో 350 ఏ అధికరణ,యునెస్కో, ఐక్యరాజ్య సమితి ఇవన్నీ కూడా మాతృభాషకు పెద్దపీట వేశాయి. ఒక అంశం మీద ఒక విద్యార్థి ఒక గంటలో మాతృభాషలో అవగాహన చేసుకుంటే ఇతర భాషల్లో అదే అంశాన్ని అవగాహన చేసుకోవాలంటే నాలుగు గంటలు పడుతుందని మనోవిశ్లేషకులు చెబుతున్నారు. నోబెల్ ప్రైజ్ గ్రహీతలు అందరూ కూడా ప్రాథమిక విద్యను తమ తమ మాతృభాషలోనే నేర్చుకున్న వారే.శ్వాస ఆగిపోతే మనిషి చస్తాడు.భాష ఆగిపోతే జాతిచస్తుందని తులసి రెడ్డి అన్నారు.

సాంఘిక సంక్షేమం వసతి గృహ్నా తనికి

కాశినాయన జనవరి 28 ప్రభాతవార్త:

కాశినాయన మండలం లోని నరసాపురం సాంఘిక సంక్షేమం వసతి గృహం ను aswo షేక్ హైఫా మంగళవారం రాత్రి తనికి చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెలా తనిఖీలో భాగంగా తనికి చేశామన్నారు తణుకిలో భాగంగా రికార్డ్ లను పరిశీలించారు అనంతరం విద్యార్థుల ను పిలిచి భోజనం ఎలా ఉంది కూరలు ఎలా ఉన్నాయి అని వివరాలు తెలుసుకున్నారు పిల్లల నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో ఆమె ఆనందం వ్యక్తం చేసారు అనంతరం అక్కడ వసతులు ఏర్పాటు పరికరాల శుభ్రత అనేక సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పిల్లలు పాల్గొన్నారు.

వేలంపాటలో పంచాయతీకి 36,600ఆదాయం

రామసముద్రం జనవరి 28 ప్రభాతవార్త

మండలంలోని చెంబకూరు గ్రామపంచాయతీ కి చెందిన మూడు చెరువులకు బుధవారం సర్పంచ్ జీకే చంద్ర రమణమ్మ,డిప్యూటీ ఎంపిడిఓ గపూర్, పంచాయతీ కార్యదర్శి రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో చేపల వేలం పాట నిర్వహించారు. ఈ చేపల చెరువుల వేలంపాటలో నలుగురు పాల్గొనగా హెచ్చు దారుని పాటగా చేపలచెరువు దక్కించు కున్న కమతంపల్లె గ్రామానికి చెందిన ఎం. శంకరప్ప రూ. 36,600లకు దక్కించుకున్నారు.ఈ వేలంలో పాల్గొన్నా సర్పంచ్ జీకే చంద్ర రమణమ్మ అధ్యక్షతన, టిడిపి సీనియర్ నాయకులు తిప్పన్న, తిరుపతి ప్రెస్ క్లబ్ మెంబెర్ నాగరాజ స్వామి, టిడిపి నాయకులు రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సైనిక దినోత్సవం రోజు తరలిరండి

కడప జనవరి 28, ప్రభాతవార్త ;

జనవరి 30వ తేదీ అమరవీరుల సైనిక దినోత్సవం రోజున కడప నగరం ఎర్రముక్కపల్లెలోని సైనికులు సర్కిల్ నందు మాజీ సైనికులు అందరూ తరలి రావాలని మాజీ సైనికుల హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఫిలిప్స్ తెలిపారు మాతృభూమి రక్షణలో అమరులైన అమర సైనికులు త్యాగం ఎనలేనిది, మరువలేనిది, దేశ ప్రజలకు భరోసా కల్పిస్తూ వీరమరణం పొందిన మిమ్మల్ని చూసి దేశం గర్విస్తుంది మీ త్యాగాలు బలిదానం దేశం ఎప్పటికీ తీర్చుకోలేని రుణం, సైనిక దినోత్సవం రోజున 30వ తేదీ శుక్రవారం ఎరుముక్కపల్లిలోని అమర సైనికుల స్థూపం వద్ద మాజీ సైనికులు అంతా హాజరై వారికి శ్రద్ధాంజలి ఘటిద్దాం మరొకసారి వారందరినీ స్మరించుకుందాం.

బద్వేల్ అర్బన్ ఎస్ఐగా హుస్సేన్ సాబ్

బద్వేలు అర్బన్, జనవరి 28, ప్రభాతవార్త ;

బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా హుస్సేన్ సాబ్ సాబ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలపై ప్రత్యేక చర్యలు చేపడతామని, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక చర్య లు చేపట్టటడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి ఇతర అసాంఘిక కార్యకలాపాలపై పాల్పడే వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు.

మండల కమిటీ ఎన్నిక

రామసముద్రం,జనవరి 28,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయుఎస్) రామసముద్రం మండల నూతన కమిటీ ఎన్నిక కొరకు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆపస్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఆపస్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని అంతే కాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థులలో దేశభక్తి, జాతీయ భావాలు నింపి శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నికల అధికారినిగా రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ రెడ్డి రాజేశ్వరి వ్యవహరించారు. అనంతరం మండలం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు : జె.హరినాథ్. స్కూల్ అసిస్టెంట్,హిందీ, మట్లివారిపల్లి. మండల ప్రధాన కార్యదర్శి : యం.వెంకటరమణ, స్కూల్ అసిస్టెంట్,సోషల్. ఆర్థిక కార్యదర్శి :పి. అశోక్ రెడ్డి. స్కూల్ అసిస్టెంట్, ఫిజిక్స్. ఉపాధ్యక్షులు : పి.రవీంద్ర, స్కూల్ అసిస్టెంట్, సోషల్ స్టడీస్. మహిళా కార్యదర్శి: టీ. వాణి పీజీటీ, ఏపీ మోడల్ స్కూల్. అనంతరం ఆపస్ రామసముద్రం మండలం నూతన అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు గా ఎన్నికైన హరినాథ్, వెంకటరమణ మాట్లాడుతూ మండలంలో ఆపస్ సంఘాన్ని బలోపేతం చేస్తామని, మండలంలోని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశానికి ఆపస్ నాయకులు సందీప్,కళ్యాణ్ చక్రవర్తి, సిద్ధారెడ్డి, భార్గవి,రవీంద్ర,భాస్కర్ తదితరులు హాజరైనారు.

భక్తులతో తిరుమలకు పాదయాత్ర

ప్రొద్దుటూరు జనవరి 28 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు శ్రీ అగస్తీశ్వర స్వామి (శివాలయం) దేవాలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వరుసగా ఐదవ సారి 600 మంది స్వామి వారి భక్తులతో కలిసి ప్రొద్దుటూరు నుండి తిరుమలకు నిర్వహిస్తున్న పాదయాత్రను బుధవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక టిటిడి కల్యాణ మండపం నుండి శ్రీవారి భక్తుల సమక్షంలో పెద్ద ఎత్తున తిరుమలకు పాదయాత్ర మొదలైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ దాదాపు 600 మందిని ప్రొద్దుటూరు నుండి తిరుమలకు అన్ని సౌకర్యాలతో పాదయాత్ర గా తీసుకుని వెళ్ళి, దర్శన భాగ్యం కల్పించడం ప్రశంసనీయమన్నారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ భక్తి భావంతో శివాలయం ఛైర్మన్ వంగల నారాయణరెడ్డి నిర్వహించే పాదయాత్ర ద్వారా ప్రతి సంవత్సరం భక్తి భావంతో ప్రజలు దేవదేవుని దర్శనం చేసుకోవడం ఆనందకరమన్నారు. అనంతరం ప్రొద్దుటూరు టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ దైవానుగ్రహం వున్న వారికే తిరుమలేశుని దర్శన భాగ్యం కలుగుతుందని, 5 సార్లు శివాలయం ఛైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తిరుమలకు పాదయాత్ర జరిగి ఎంతో మంది దర్శనం చేసుకునే అవకాశం కల్పించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, ఈవి సుధాకర్ రెడ్డి టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ రాష్ట్ర వాల్మీకి బోయ కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు నంద్యాల ఆనంద భార్గవరెడ్డి రాజు పాలెం మాజీ జడ్పిటిసి తోట మహేశ్వర్ రెడ్డి బచ్చల వీర ప్రతాప్ కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కామనూరు చంద్రశేఖర్ రెడ్డి, గంజికుంట ఆంజనేయులు, తలారి రమేష్, డీలర్ కాచన శ్రీనివాసులు రెడ్డి, మరియు నాయకులు, కార్యకర్తలు, శ్రీ వారి భక్తులు పాల్గొన్నారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

పోరుమామిళ్ల రూరల్, జనవరి 28 ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ , జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు వారి ఆదేశాల ప్రకారం, స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి చంద్ర మోహన్ రెడ్డి సిబ్బంది కలసి బుధవారం పట్టణంలోని ఎరువుల దుకాణాలు తనిఖీ చేసి, స్టాక్ వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వారు నిర్ణయించిన ధరలకు విక్రయించాలు ఎవరైనా అధిక ధరలకు విక్రయించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

పిల్లలకు స్కూల్ మెటీరియల్ వితరణ

సుండుపల్లి, జనవరి 28 ,ప్రభాతవార్త :

మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లి ప్రాథమిక పాఠశాలకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు నంద్యాల వెంకట సిద్దయ్య ఆయన సతీమణి నాగేశ్వరి ఇరువురు కలిసి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 30 మంది పిల్లలకు 10 వేలు రూపాయలు విలువచేసే మెటీరియల్స్ పలకలు, బలపాలు,పెన్నులు,కాఫీ రైటింగ్ నోట్స్ మొదలైనవంటి వస్తువులను ఉచితముగా అందజేయడం జరిగిందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కోటగుండ్ల కవిత తెలియజేశారు. ఈ సందర్భంగా దాత వెంకట సిద్ధయ్య మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని వృత్తిపట్ల నిబద్ధత అంకితభావంతో పనిచేయాలని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని దేశ భవిష్యత్తు పార్లమెంటులో కాదు పాఠశాలలో రూపు దిద్దుకుంటుందని తెలియజేశారు,నేను నా వృత్తి పట్ల మనసా వాచా కర్మణా అనుసరించి సిత్త శుద్ధితో పనిచేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమృ నాయక్ ,మహబూబ్ జాన్ ,సిద్దూనాయక్,నాగరాజ నాయక్ అంగన్వాడీ వర్కర్ సునిత,తల్లి దండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం

కలికిరి, జనవరి 28, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లి, మేడికుర్తి పంచాయతీలలో బుధవారం కలికిరి మండల వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీలకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో వైసీపీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త, నాయకులు పని చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, వైసీపీ సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, నాయకులు రత్నశేఖర్‌రెడ్డి, నల్లారి శ్రీకర్‌రెడ్డి, ఎస్.శివాజీ, వైసీపీ నాయకులు మల్లికార్జున, జగన్‌నాథ్‌కుమార్, రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి వి.హరి, కలికిరి మండలం వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సహదేవ, కలికిరి మండలం వైసీపీ ప్రధాన కార్యదర్శి కంభం ద్వారకనాథ్‌రెడ్డి, కలికిరి పంచాయతీ వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్.హనీఫ్, సీనియర్ నాయకులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలన

కలికిరి, జనవరి 28, ప్రభాతవార్త:

కలికిరి మండలంలోని అద్దెవారిపల్లె గ్రామ పంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని బుధవారం అన్నమయ్య జిల్లా వ్యవసాయాధికారి జి.శివనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. అలాగే ప్రతి రైతుకు ఈకేవైసీ తప్పకుండా చేయాలన్నారు. అనంతరం పత్తెగడ పంచాయతీలో బుధవారం జరుగుతున్న పొలం పిలుస్తోంది – వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం వ్యవసాయాధికారిణి హేమలత, ఏఈవో ఇంద్ర, బీటీఎం అమృతకుమార్‌రెడ్డి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదు కార్యక్రమం వేగవంతం

కలికిరి, జనవరి 28, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె గ్రామ పంచాయతీలో కలికిరి మండలం వ్యవసాయాధికారిణి హేమలత పర్యవేక్షణలో ఆర్టికల్చర్ అసిస్టెంట్ బిందు పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా చేస్తున్నారు. రైతులకు సంబంధించిన భూములను సందర్శించి పంట నమోదు చేయడం జరుగుతోంది. పంచాయతీలో ఇప్పటికే రైతులకు సంబంధించిన భూములకు సంబంధించి పంట నమోదు 50 శాతం పూర్తయింది. ఈ సందర్భంగా ఆర్టికల్చర్ అసిస్టెంట్ బిందు పంట నమోదుపై రైతులకు అవగాహన కల్పిస్తూ రైతులకు ఈకేవైసీ కూడా ముమ్మరంగా చేస్తున్నారు.

కఠినమైన చర్యలు తీసుకోవాలి

పోరుమామిళ్ల రూరల్, జనవరి 28 ప్రభాతవార్త:

గుప్త నిధుల కోసం నా సొంత స్థలంలో అక్రమ నిర్మాణం చేసి క్షుద్ర పూజలు చేసి భయభ్రాంతులకు గురిచేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని టేకూరు గ్రామం నివాసి మాదన చెన్నమ్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మా స్థలంకు ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు నా స్థలంలో రాత్రింబగళ్లు గుప్త నిధుల కోసం తొవ్వించి గ్రామంలో ఉన్న ప్రజలను భయభ్రాంతులను గురిచేసి, నిమ్మకాయలతో పూజలు చేస్తున్నారన్నారు. ఎవరిని అటువైపు రానివ్వకుండా అడ్డుకొని పెద్దపెద్ద గుంతలతో తవ్వడం జరిగిందన్నారు.

శ్రామికులకు పనులు కల్పించాలి

దువ్వూరు, జనవరి 28, ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని శ్రామికులకు వెంటనే పనులు కల్పించాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 గ్రామ పంచాయతీల్లో అడిగిన శ్రామికులందరికీ పనులు కల్పించాల్సిన బాధ్యత ఉపాధి హామీ సిబ్బందిపై ఉందన్నారు. అలాగే మెటీరియల్ కు సంబంధించిన డబ్బులు విడతల వారీగా అందజేయాలన్నారు. ఉపాధి హామీకి సంబంధించిన రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రమణా రెడ్డి, ఏపీఓ లక్ష్మీ నారాయణ, ఈసీ ఇందిరా ప్రియాంక పాల్గొన్నారు.

డీలర్లు సక్రమంగా పంపిణీ చేయాలి

దువ్వూరు, జనవరి 28, ప్రభాతవార్త:

చౌక దుకాణపు డీలర్లు తమ పరిధిలోని వినియోగదారులకు నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని తహసిల్దార్ సంజీవరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడక్కడ చౌక దుకాణాల్లో తూకాలు తక్కువగా ఇస్తున్నారని రేషన్ కార్డు దారులు ఫిర్యాదు చేస్తున్నారని అందువల్ల అటువంటి వారు ఎవరైనా ఉంటే సక్రమంగా తూకాలు వేసి వినియోగ దారులకు ఇవ్వాలన్నారు. చక్కెరకు సంబంధించి డిడిలు చెల్లించి చక్కెర పంపిణీ చేయాలన్నారు. కొన్ని చౌక దుకాణాలకు ఇటీవల బియ్యం బదులు రాగులు, జొన్నలు వస్తున్నాయని వాటిని కూడా రేషన్ కార్డు దారులకు అందజేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రిమ్స్ యూజీ పీఎస్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

కడప క్రైం, జనవరి 28, ప్రభాతవార్త:

నగరంలోని రిమ్స్ యూజీ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వఆథ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్‌లో రికార్డులు పరిశీలించి స్టేషన్ పరిసరాలను, పాత నేరస్తులు, సస్పెక్ట్‌ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. గ్రామాల్లో నైట్ హాల్ట్ చేయాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పరిష్కరించాలని రిమ్స్ సీఐ రామకృష్ణారెడ్డిని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యను సావధానంగా విని చట్ట పరిధిలో న్యాయం చేయాలని రిమ్స్ పీఎస్ సీఐకి సూచించారు.

పోలీసు ఉద్యోగం వచ్చినందుకు గర్వపడాలి

కడప క్రైం, జనవరి 28, ప్రభాతవార్త:

ప్రజలకు నేరుగా సేవ చేసే ఉద్యోగం సాధించినందుకు గర్వపడాలని ట్రైనీ కానిస్టేబుళ్లను ఉద్దేశించి జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అన్నారు. బుధవారం నగర శివార్లలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రాన్ని ఎస్పీ సందర్శించారు. శిక్షణ పొందుతున్న అనంతపురం జిల్లాకు చెందిన ట్రైనీ కానిస్టేబుళ్లతో మమేకమై శిక్షణ జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటు శిక్షణ కేంద్రంలోని మౌలిక వసతులు, వసతి, మెస్ గురించి శిక్షణార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌డోర్, ఔట్‌డోర్‌లలో ఎలాంటి శిక్షణ పొందుతున్నారో శిక్షణార్థులను అడిగి తెలుసుకున్నారు. శిక్షణార్థులతో కలిసి ఎస్పీ భోజనం చేశారు. సమాజంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులనే ఆశ్రయిస్తున్నారంటే ప్రజలు పోలీసు యూనిఫాంకు ఇస్తున్న విల

మధ్యంతర భృతిని ప్రకటించాలి

బద్వేలు, జనవరి 28, ప్రభాతవార్త

ప్రభుత్వం 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించి అమలు చేయాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అట్లూరులో జరిగిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పిఆర్‌సి గడువు ముగిసి ఇప్పటికే రెండు సంవత్సరాల ఆరు నెలల కాలం పూర్తి అయ్యి నందున, జూలై 2023 నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పిఆర్‌సి అమలు చేయవలసి ఉన్నందున, ఉద్యోగులు ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా, సంక్రాంతి కానుకగా పిఆర్సి కమిషన్ నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అట్లూరు ఎంఆర్సి నందు ఎన్‌టిఏ మండల అధ్యక్షుడిగా ప్రాథమిక పాఠశాల మల్లినేనిపట్నంలో పనిచేస్తున్న కట్టా కృష్ణయ్యను, ప్రధాన కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల దిన్నెమీద పల్లెలో పని చేస్తున్న పోకల రమణారెడ్డిని, ఆర్థిక కార్యదర్శిగా ఉన్నత పాఠశాల అట్లూరు నందు తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పాండురంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని అదేవిధంగా మండల విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌టిఏ రాష్ట్ర కౌన్సిలర్ మానుగుంట రవిశంకర్, జిల్లా గౌరవాధ్యక్షులు కూరాకు రవీంద్ర పాల్గొన్నారు.

వైసిపి దుబాయ్ కన్వీనర్‌గా సయ్యద్ అక్రమ్

కడప కార్పొరేషన్ జనవరి 28 ప్రభాతవార్త:

దుబాయ్ వై.యస్.ఆర్ పార్టీ కన్వీనర్‌గా సయ్యద్ అక్రమ్‌ను నియమించారు. ఈ సందర్భంగా అక్రమ్ మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో పని చేస్తూ పార్టీ అభ్యున్నతి కొరకు అను నిత్యం పని చేస్తానని దుబాయ్ సీనియర్ నాయకులతో పాత కమిటీ సలహా సూచనలతో కొత్త సభ్యులతో కలిసి పార్టీ కోసం పనిచేస్తున్నారు. కరోనా కష్టకాలంలో గత జగన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలతో పాటు ప్రవాసాంధ్రులకు ఆదుకొన్నాదని గుర్తు చేశారు. నాపై నమ్మకంతో దుబాయ్ కన్వీనర్‌గా నియమించిన ప్రజా హృదయ నేత పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డికి, ఇందుకు సహకరించిన కడప, రాజంపేట ఎంపీలు వై.యస్. అవినాష్ రెడ్డి, పి.మిథున్ రెడ్డి, వై.యస్.ఆర్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, ఏ. అమర్నాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు కె. సురేష్ బాబు, ఎన్ఆర్ఐ గ్లోబల్ కన్వీనర్ ఏ. సాంబశివ రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

వైసిపి దోహా ఖతార్ కన్వీనర్‌గా జాఫర్ హుస్సేన్

కడప కార్పొరేషన్ జనవరి 28 ప్రభాతవార్త:

వైసిపి దోహా ఖతార్ కో కన్వీనర్‌గా ఉన్న షేక్ జాఫర్ హుస్సేన్ పార్టీకి అంకిత భావంతో పని చేస్తున్నందుకు పార్టీ అధిష్టానం గుర్తించి దోహా ఖతార్ కు కన్వీనర్ పదవి ఇచ్చారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఖతార్ కన్వీనర్‌గా నియమించిన వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి, ఇందుకు సహకరించిన కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ. వై.యస్. అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి . రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే సుధా, అన్నమయ్య జిల్లా పరిశీలకులు కె. సురేష్ బాబు, ఎన్ఆర్ఐ గ్లోబల్ కన్వీనర్ ఏ. సాంబశివ రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

బిజెపి బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలి

ప్రొద్దుటూరు జనవరి 28 ప్రభాతవార్త

నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలని బిజెపి మహిళా మోర్చా నేత సివి జయలక్ష్మి తెలిపారు. బుధవారం బిజెపి మహిళా మోర్చా నేత సి.వి.జయలక్ష్మి ఆధ్వర్యంలో రాజుపాలెం, ప్రొద్దుటూరు, మండలాలలోని 30 కుటుంబాలు ఆమె నివాసంలో బిజెపి లో చేరారు. ఈ సందర్భంగా సివి జయలక్ష్మి మాట్లాడుతూ పార్టీకి మనం అందరం కలిసి సేవ చేస్తే, మనల్ని పార్టీ రక్షిస్తుంది అని, త్వరలో దేశం మొత్తం బిజెపి మయం అవుతుందని జోస్యం చెప్పారు. ప్రొద్దుటూరు బిజెపి అధ్యక్షుడు వంకదార నరేంద్ర రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణతో కూడిన పార్టీ అన్నారు. ప్రొద్దుటూరు బిజెపి నాయకుడు న్యాయవాది సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ కోసం అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సాయి, సుబ్బు, జి.రామసుబ్బయ్య, గూడూరు శంబులింగం, ఇల్లూరు రామకృష్ణ, పట్టాభి, రంగస్వామి రెడ్డి, కల్లూరు గంగయ్య, కందుకూరు వీరయ్య, కల్లూరు వెంకట సుబ్బయ్య, శెట్టి పల్లె మునిరామయ్య, కట్టిపల్లె మునిస్వామి, కుమ్మరి మల్లికార్జున, సిరివేళ్ళ సుబ్బారాయుడు, కల్లూరు బాల గంగాధర్, ఇల్లూరు శ్రీనివాసులు, నూరుల్లా, ఇల్లూరు జగన్ మోహన్, అమరేంద్ర, ఇల్లూరు గోవర్ధన్ కుమార్, ఇల్లూరు చిన్న శేషయ్య, ఎల్లనూరు దినేష్, ఇల్లూరు రామకృష్ణ, మురళి ధర రెడ్డి, గుగ్గుళ్ల గంగాధర్‌లు పాల్గొన్నారు.

యాక్షన్ ప్లాన్‌తో తంబళ్లపల్లె అభివృద్ధి

తంబళ్లపల్లె జనవరి 28 ప్రభాతవార్త ః

ప్రభుత్వం నియోజకవర్గాల అభివృద్ధిలో భాగంగా 2047 విజన్ యాక్షన్ ప్లాన్ టీం మెంబర్లు తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని 2047 విజన్ యాక్షన్ ప్లాన్ డిడిఓ పీ.డి వెంకటరత్నం సూచించారు. బుధవారం పాత ఎస్టి బాలికల స్వగృహంలో 2047 విజన్ కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన 2047 విజన్ యాక్షన్ ప్లాన్ విధి విధానాలను, అధికారుల సమన్వయంతో తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళికలపై దృష్టి సారించాలని తెలిపారు. ఆయన వెంట సిపిఓ వెంకట పెద్దయ్య, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవో మారుతీ కుమార్, ఏపిఓ అంజనప్ప, 2047 టీం మెంబర్లు పాల్గొన్నారు.

పాడి రైతులు పశు బీమా సద్వినియోగం చేసుకోండి

పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ రసూల్ సాబ్.

తంబళ్లపల్లె జనవరి 28 ప్రభాతవార్త ః

పాడి రైతులు పశు బీమా, పెయ్య దూడల సూదులను సద్వినియోగం చేసుకోవాలని మదనపల్లె పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ రసూల్ సాబ్ సూచించారు. బుధవారం ఆయన గుండ్లపల్లి, ఎగువ బోయపల్లెలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పసు ఆరోగ్యశిబిరాలను సందర్శించారు. ఈ శిబిరంలో 187 పశువులకు బ్యూటాక్స్ పిచికారి, 38 పశువులకు గర్భకోశ వ్యాధిచికిత్స, 130 పశువులకు నట్టల నివారణ మందు తాపించారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ రూ 300 చెల్లించి మూడేళ్లు కాలానికి రూ 30 వేలు బీమా, గొర్రెలకు రూ 60 లతో రూ 6000 బీమా పొందవచ్చని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ సుమిత్ర, మండల డాక్టర్ విక్రమ్ రెడ్డి, అంబులెన్స్ డాక్టర్ ఇందు, సహాయకులు భాస్కర్ రెడ్డి, సాదిక్ భాషా, కిరణ్, ప్రవీణ్, రమేష్ పాడిరైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలిలన

పెద్దమండెం జనవరి 28 ప్రభాతవార్త

పెద్ద మండలలోని కల్చర్ల పంచాయతీలో బుధవారం ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరత్నం పనులను పరిశీలించారు. నీటిని విలువ అంధకాలను పనికి చేశారు. రోజువేతనం రూ.300 పడేవిధంగా కూలీలకు పనులు కల్పించాలని, మార్చి చివరినాటికి 100 పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. అలాగే ఆర్టికల్చర్ పండ్ల తోటలు పశుగ్రాసం పెంచుకునే రైతులకు అవకాశం కల్పించి ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఉపాధి సిబ్బందితో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అందరిచేత పండ్ల తోటల కంపోస్ట్ ఫిట్స్ సోప్ బిట్లు నీటినిలో కందకాలు కాలువ పనులు చెరువులు వాటర్ షెడ్ పనులు నీటి పొట్టలో సిసి రోడ్డు పనులు పై ప్రత్యేక దృష్టి పెట్టి కూలీల శాతం పెంచి పనులను వేగవంతం చేయాలని ప్రతి కూలీకి 300 రూపాయలు రోజు వేతనం చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు కుమార్ సునీల్ పురుషోత్తం రెడ్డి వెంకటరమణ భాస్కర శివానంద గంగాధర ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుండి అభివృద్ధి చెందే దిశగా పని చేద్దాం

లక్కిరెడ్డిపల్లి జనవరి 28 ప్రభాతవార్త

గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మాదిగలు అభివృద్ధి చెందే దిశగా అందరం కలిసి పని చేద్దామని ఎండి పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లిలో మాదిగల కమిటీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు దొడ్డి సురేష్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకున్నారు. రాబోయే పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మాదిగలు ఐక్యతతో పోరాటం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎండిపిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సివి రమణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్నకేశవులు రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య రాయలసీమ ఇన్చార్జి విజయ్ కుమార్ చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి పురుషోత్తం అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు నాగేశ్వరరావు జిల్లా ఇన్చార్జి నాగార్జున జిల్లా కార్యదర్శి కృష్ణయ్య ఎంపీటీసీ రామరాజు రాయచోటి ఇన్చార్జి సురేష్ పుంగనూరు ఉపాధ్యక్షులు హరిబాబు సంబేపల్లి మండల అధ్యక్షులు బాబు ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం అధ్యక్షులు మనీ తిరుమల రావు రామాపురం మండల అధ్యక్షుడు ధోని గౌరవాధ్యక్షులు రమణయ్య లకిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు బాబు కెవిపల్లి మండల అధ్యక్షుడు ఆంజనేయులు ఉపాధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలకు మంచి స్పందన

కురబలకోట జనవరి 28 ప్రభాతవార్త.

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కురబలకోట మండలంలో ఈనెల 19 నుంచి నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలకు పాడి రైతుల నుంచి మంచి స్పందన లభిస్తుంది. కురబలకోట(M) ఎర్రబల్లి గ్రామంలో బుధవారం పశు వైద్య పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం పాడి సంపద అభివృద్ధి ఈనెల 19 నుంచి 31 వరకు గ్రామాలలో పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ శిబిరాల్లో పశువులకు వివిధ రకాల వ్యాధులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శిబిరాలకు మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పసుపు అధికారి డా.గుణశేఖర్ పిళ్లై పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ శిబిరంలో సుమారు 112పశువులకు పిడుదుల నివారణ పిచికారీ, 23 ఆవులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, మరియు 227 గొర్రెలు, మేకల కు నట్టల నివారణ మందులు తాపించడము జరిగిందని పశువైద్యాధికారి సుజనా శ్రీ తెలిపారు.

పీలేరులో బార్ ఏర్పాటు కొరకు దరఖాస్తులు ఆహ్వానం

పీలేరు జనవరి 28 ప్రభాతవార్త:

పీలేరులో రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చినటువంటి నోటిఫికేషన్‌లో మిగిలినటువంటి బార్ నకు సంబంధించి బుధవారం అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ అధికారి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి ఉన్నారు. బార్ యొక్క లైసెన్స్ కాల పరిమితి ఆగస్టు నెల 31,2028 వరకు ఉంటుంది, సదరు బార్ నకు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి నెల నాలుగో తేదీ సాయంత్రం 6:00 గంటలు, ఆ సమయంలోపల అప్లై చేయదలచిన వారు ఐదు లక్షల పదివేల రూపాయలు, ఐదు లక్షలు అప్లికేషన్ ఫీజు మరియు 10000 ప్రాసెసింగ్ ఫీజు నాన్ రిఫండబుల్ అమౌంట్‌గా చెల్లించి దరఖాస్తును ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ లేదా హైబ్రిడ్ మోడల్ ద్వారా అప్లై చేసుకొనవచ్చును.లక్కీ డ్రాను ఫిబ్రవరి నెల 5వ తారీఖున జిల్లా కేంద్రం మదనపల్లిలో కలెక్టర్ ఆఫీస్ నందు ఉదయం 8 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. మిగిలిన వివరములు కొరకు పీలేరు ఎక్సైజ్ కార్యాలయం తగిన వివరాలకు సంప్రదించాలని పీలేరు ఎక్సైజ్ సీఐ సుబ్బారెడ్డి తెలిపారు.

సిఎం సహాయనిధి పేదలకు ఓ వరం : ఎమ్మెల్యే

మదనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :

చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సిఎం సహాయనిధి నిరుపేదలకు ఓ వరం అంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని కురవంకకు చెందిన దూదేకుల షరీఫ్‌కు సిఎం సహాయనిధి కింద రూ.64,500లు చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలు వైద్యచికిత్సల కోసం వెచ్చించిన బిల్లులను సిఎం సహాయనిధి కింద ధరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మదనపల్లె నియోజకవర్గంలో వందలాది మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి కింద నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అనంతరం వివిధ కారణాలతో ఘర్షణపడి మదనపల్లె జిల్లా ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే పరామర్శించారు.

సమస్యలపై మంత్రి సత్యప్రసాద్‌కు మండిపల్లి వినతి

మదనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :

రాయచోటి ప్రజల సమస్యలపై రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌కు మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. బుధవారం సచివాయంలో ఆయన రెవెన్యూశాఖా మంత్రిని కలసి రాయచోటిలో రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని విన్నవించారు. ఈఅంశంపై రెవెన్యూశాఖామంత్రి సానుకూలంగా స్పందించి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాయచోటి ప్రాంతంలో ప్రజలు, రియల్‌ఏస్టేట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై విన్నవించడం జరిగింది. గతంలో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్ విలువలను 20నుంచి 30శాతం వరకు పెంచడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రం మారినప్పటికి అదే విలువలు కొనసాగడం వల్ల పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాయచోటి ఎస్ఆర్ఓ పరిధిలో రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించడంతో పాటు ఫిబ్రవరి నుంచి ప్రతిపాదిత మార్కెట్ విలువ పెంపును నిలిపివేయాలని ప్రజల రియల్‌ఏస్టేట్ రంగ ప్రవేశాల దృష్ట్యా పరిశీలించాలని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు.

5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

నందలూరు, జనవరి 28 ప్రభాతవార్త :

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయం నందలూరు పరిధిలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ హైమావతి తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ జనవరి 20 నుంచి ఫిబ్రవరి 19, 2026 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, పుస్తకాలు, యూనిఫాం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నరసింహాస్వామి ఆలయంలో వైద్యపరీక్షలు

మదనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీఅభయ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయ ప్రాంగణం నందు బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. కోలార్‌కు చెందిన జాలప్ప మెడికల్ కళాశాల వారి సహకారంతో సుమారు 100మంది నిరుపేదలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా బీపి, షుగర్, టూడిఎకో గుండెపరీక్షలను నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు రమేష్‌స్వామి, కుమారస్వామి, ఆలయ ఛైర్మెన్ దయ్యాల మల్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్యక్యాంపు నిర్వహించారు. వైద్య పరీక్షల్లో మెరుగైన వైద్యం కోసం సూచనలు, సలహాలు ఇచ్చారు.

మున్సిపల్ వర్కర్లును రెగ్యులర్ చేయాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి

మదనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :

కమిషనర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసి 10గంటల పని విధానం రద్దు చేసి పెరిగిన జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను పెంచాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, యూనియన్ నాయకులు మస్తాన్, జిల్లా కన్వీనర్ ముభాకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా కార్మికులు సాదించుకొన్న 29చట్టాలను రద్దు వాటి స్థానంలో కార్పోరేట్ల ప్రయోజనాల కోసమే నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రప్రభుత్వం తెచ్చిందన్నారు. వీటి అమలు కారణంగా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ఫిబ్రవరి 12న చేపట్టే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి నాణ్యమైన పనిముట్టు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. పెండింగ్‌లోని వేతనాలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు తరుమల, దేవా, శ్రీనివాసులు, జానకి, ప్రసాద్, ఇంద్రాణి, రాధ తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్‌ప్లాన్ ప్రకారమే డ్రైనేజి పనులు చేపట్టాలి

సిపిఐ నాయకులు డిమాండ్

మదనపల్లె, జనవరి 28 ప్రభాతవార్త :

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

పట్టణంలోని కదిరిరోడ్డులో చేపడుతున్న డ్రైనేజీ పనులు మాస్టర్‌ప్లాన్ ప్రకారమే చేపట్టాలని సిపిఐ నాయకులు క్రిష్ణప్ప, మురళీలు డిమాండ్ చేశారు. బుధవారం డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులపై ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా చేపడుతున్న డ్రైనేజి నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మదనపల్లెలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు పెరుగుతోందని అధికారులు ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని మాస్టర్‌ప్లాన్ ప్రకారమే కాలువ నిర్మాణం చేపట్టాలన్నారు. గత ఏడాది మాస్టర్ ప్లాన్ జిఓ తీసుకొచ్చి పనులు చేపట్టడం సమంజసం కాదన్నారు. వ్యాపారుల ప్రయోజనాల కోసమే అధికారులు ప్రజాధనం దుర్వినియోగం చేసి కాలువ పనులు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

గడ్డి ఉత్పత్తిదారుల అవగాహన సదస్సు

రామసముద్రం, జనవరి 28 ప్రభాతవార్త

చెంబకూరు గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసి నరైతు సహకార సంఘ సమావేశంలో, నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ అధికారులు సదాశివ, లత మాట్లాడుతూ రైతులకు కావలసిన సదుపాయాలను అందించడం అందుబాటులో ఉంటుందని, ఈ సందర్భంగా తెలియజేశారు. రైతులు కావలసిన సదుపాయాలను ఈ సంఘాల ద్వారా అందుకోగలరని, అలాగే ఈ సంఘం ద్వారా లభించే సబ్సిడీలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఈ ఓ, సహకార సంఘం అధ్యక్షులు తిప్పన్న, రంగాని వెంకటేష్టెకుపల్లి రమణ, టేకుపల్లి రామ్మూర్తి,నాగప్ప,కాప్పల్లి వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

31 నుంచి శ్రీ శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి తిరుణాల

సదం జనవరి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని పాలమంద పంచాయతీ జంగంపల్లిలో వెలసిన శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 31 నుంచి రెండు రోజులపాటు తిరునాళ్ల వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 31న చెక్కభజనలు, పిల్లన గ్రోవి లు కోలాటంలతో దేవర ఎద్దులు తో పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అదేవిధంగా ఆరోజు రాత్రి అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీన శ్రీశ్రీశ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అనంతరం గ్రామోత్సవం, సాయంత్రం రథోత్సవం జరుగుతాయని తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు ఆలయాన్ని వివిధ రంగులతోను, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ ఆలయాన్ని దాదాపు 500 సంవత్సరాల క్రితం నిర్మించినట్లు తెలుస్తోంది. ఇక్కడ శివాలయంలో ఏర్పాటు చేసిన నంది విగ్రహం చెట్టు లో నుంచి పుట్టినట్లుగా ఉంది. ఆలయంలో స్వామివారికి మొక్కులు తీర్చుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం.

తలకోనకు ప్రత్యేక బస్సు సర్వీసు

పీలేరు జనవరి 28 ప్రభాతవార్త:

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శైవక్షేత్రం తలకోన, కాణిపాకంకు పీలేరు నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎస్ ఎండి రోషన్ తెలిపారు. బుధవారం తలకోనలో ప్రత్యేక పూజలు నిర్వహించి బస్సు సర్వీసు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం పీలేరు నుంచి తలకోన, అక్కడి నుంచి కాణిపాకం, కాణిపాకం నుంచి పీలేరుకు బస్సు సర్వీను నడుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ధనుంజయలు. బస్టేషన్ మేనేజర్ బాబునాయక్, యూనియన్ నాయకులు సి.వి. రమణ. భాదర్ బాషా, ఆదినారాయణ. సుబ్బరామయ్య, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

భూసర్వేలో నిబంధనలు పాటించాలి

చౌడేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త

ప్రసంగిస్తున్న తహశీల్దార్ పార్వతి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వేలో నిబంధనలు పాటించాలని తహశీల్దార్ భూపతి పార్వతి అన్నారు. స్థానిక పరిపాలనా భవనంలోని తహశీల్దార్ ఛాంబర్‌లో మండలస్థాయి విఆర్వోలు, సర్వేయర్లతో సమావేశం జరిగింది. ఆర్ఓఆర్, రీసర్వే. పాసుపుస్తకాల మ్యుటేషన్లను సరైన రికార్డుల ఆధారితంగానే నిర్వహించాలన్నారు. రీసర్వేలకు వెళ్ళినప్పుడు రై

నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి

లక్కిరెడ్డిపల్లి: జనవరి 28 ప్రభాతవార్త

నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. మానవత ఆధ్వర్యంలో జెడ్పి ఉన్నత బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మానవతా విలువలు పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి బహుమతి 1000, రెండో బహుమతి 500, మూడో బహుమతి 300 విద్యార్థులకు నగదు రూపంలో కన్వీనర్ శివయ్య, ఉపాధ్యక్షుడు పకీరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి 25 వేల రూపాయలు అందజేస్తున్నామని అలాగే పేద విద్యార్థి చదువుకుంటూ ఆర్థికంగా ఇబ్బంది పడిన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా అనారోగ్యంతో బాధపడే వారికి కూడా మానవతా తరపున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో మండల ఫస్ట్ వచ్చిన వారికి మానవతా తరపున ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత తహశీల్దార్‌కు సన్మానం

పీలేరు జనవరి 28 ప్రభాతవార్త:

తహసిల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మదనపల్లి జిల్లా నూతన కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా పీలేరు తహశీల్దార్ శివకుమార్ ఉత్తమ అవార్డు అందించారు. అలాగే డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తూ తహశీల్దార్‌గా పదోన్నతిపై పీలేరు తహశీల్దార్‌గా ఎనిమిది నెలల కాలం నుండి విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఆయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వ అధికారుల సిఫారసు మేరకు ఆయన కలెక్టర్ నిశాంత్ కుమార్ చేత ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఆయన సేవలను గుర్తించి పీలేరు ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రుల ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్‌ను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శివకుమార్ మాట్లాడుతూ తమ పరిధిలో ప్రజలకు ఏ సమస్య ఉన్న పరిష్కార మార్గం చూపుతానని తక్కువ కాలంలోనే ఉత్తమ సేవలు అందించిన నాకు అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ వార్త ఇంచార్జ్ నాగరాజ, టీవీ5 రిపోర్టర్ మస్తాన్, సాక్షి రామాంజులు, ఈనాడు సురేంద్ర, లోకల్ ఛానల్ వి. మయూర్ నాథ్, టెన్ టీవీ తులసి, బిగ్ టీవీ రవి, రిపోర్టర్ లోకనాథం, ఎస్సీ సంఘం నాయకులు సుభాష్, ఆనంద్ స్వామి, సుబ్రమణ్యం, ప్రభాకర, కాకులారంపల్లి మాజీ సర్పంచ్ వెంకటరమణ, మూర్తి, మొహమ్మద్ అలీ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసీపీ కౌన్సిలర్

పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించిన మంత్రి

రాయచోటి జనవరి 28 ప్రభాతవార్త

రాయచోటి మున్సిపాలిటీ నాలుగో వార్డ్ వైసీపీ కౌన్సిలర్ విజయవాడ క్యాంపు కార్యాలయంలో రాయచోటి పట్టణ టిడిపి మైనార్టీ నాయకులు బోనుమల ఖాదరవల్లి ఆధ్వర్యంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసీపీ నుండి పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వారికి టీడీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోనే 4వ వార్డు వైసీపీ కౌన్సిలర్, వైసీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కొలిమి హారూన్ భాషా,కొలిమి ఇనాయత్ భాషా, ఖాతీబ్ సోహరాబ్ (సర ఇండస్ట్రీస్), మొగల్ ఫైజాన్, మహమ్మద్ ఆదమ్, అలీ నవాజ్, గణి, నోరుల్లహ్ పలువురు ముఖ్య వైసీపీ నేతలు మంత్రి మండిపల్లి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. రాయచోటి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తూ, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ, ప్రజల పట్ల ఎల్లప్పుడూ అండగా నిలిచి, వారి సమస్యలను తనవిగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి త్యాగం, కృషి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై విశ్వాసంతో ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

చెన్నైకి చెందిన రాంపెక్స్‌తో మీట్స్ ఎంఓయు

కురబలకోట జనవరి 28. ప్రభాతవార్త

కురుబలకోట మండలం అంగళ్లు గ్రామ సమీపంలోనిమిట్స్ (మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో బుధవారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ మరియు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (డేటాసైన్స్) విభాగాల వారు పరిశ్రమ-అకాడమియా సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు చెన్నైకి చెందిన రాంపెక్స్ టెక్నాలజీస్‌తో అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ.)పై సంతకాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నైకి చెందిన రాంపెక్స్ టెక్నాలజీస్ ఫౌండర్ అండ్ సిఈఓ ప్రదీప్ పళనిసామి, డైరెక్టర్ కేఎస్ ప్రశాంత్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రదీప్ పళనిసామి మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక ప్రపంచంలో సైబర్ సెక్యూరిటీ ద్వారా డిజిటల్ భద్రత, నెట్‌వర్క్ రక్షణ, డేటా సురక్షిత నిర్వహణ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ ఎం.ఓ.యూ. ద్వారా విద్యార్థులకు పరిశ్రమ ఆధారిత ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలు అందించడంతో పాటు నూతన టెక్నాలిజీలు అయిన జావా, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమమేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామనాథన్, విభాగాధిపతులు డాక్టర్ ఎస్.వి.ఎస్. గంగా దేవి, డాక్టర్ ఎస్. కుసుమ, అసిస్టెంట్ డైరెక్టర్ - ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎం. బాలాజీలు పాల్గొన్నారు.

ఏపీఐఐసి కోసం 84మంది నిరుపేద రైతుల పాట్ట కొట్టకండి

జీవనాధారమైన భూములు లేకపోతే ఆత్మహత్యే గతి... మదనపల్లె కలెక్టర్‌కు ఫిర్యాదు.

తంబళ్లపల్లె జనవరి 28 ప్రభాతవార్త ః

ప్రభుత్వం మండలంలోని రెడ్డికోట, కుక్కరాజుపల్లి పంచాయతీలలోని నాలుగు గ్రామాలకు చెందిన 84 మంది నిరుపేద ఎస్సీ, బిసి రైతుల46.527 ఎకరాల భూములను ఏపీఐఐసీకి ధారాదత్తం చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ విషయమై రెండు పంచాయితీల్లోని రైతులు గత మూడు మాసాల క్రితం ధర్నా సైతం నిర్వహించి జిల్లాకలెక్టర్, సబ్‌కలెక్టర్, తాశీల్దార్లకు ఫిర్యాదులు చేస్తూ వచ్చారు. గతవారం తంబళ్లపల్లె తాసిల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రైతులతో సమావేశమై రైతులకు న్యాయం చేస్తామని బుధవారం వరకు సమయం ఇచ్చి వెళ్లారు. రైతులు జీవనాధారమైన భూములు ఇచ్చేది లేదని గట్టిగా తమ వాదనలు వినిపించారు. పెద్దలు సంపాదించిన భూములు పోతే ఆత్మహత్య శరణమని జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్కు లిఖిత పూర్వపు ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఏపీఐఐసీకి భూముల సర్వే ఓవర్గం నాయకుల సలహాతో రెవెన్యూ అధికారులు మా భూములు ల్యాండ్ యాక్యువేషన్ చట్టం ద్వారా లాక్కోవాలని చూస్తున్నారని, రెవెన్యూ అధికారులు భూ కేటాయింపు విషయమై సంబంధిత రైతులకు 26.1.2026 తేదీన పేపర్ యాడ్ వేశారు తప్ప భూసేకరణ చట్టం ప్రకారం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా గ్రామస్థాయిలో రైతులతో విచారణ చేయకుండా భూసేకరణ పేరుతో భూములు లాక్కుంటే మేము ఎలా బతకాలని నిలదీస్తున్నారు. టిడిపికి అండగా నిలబడితే మా భూములే లాక్కుంటారా టిడిపి ఆవిర్భావం నుండి ఈ నాలుగు గ్రామాల బిసి, ఎస్సీ నిరుపేద రైతులు పార్టీకి అండగా నిలబడి ఓట్లు వేసి గెలిపించినందుకు మా భూములే లాక్కుంటారా అని నిరుపేద రైతులు ఆక్రోషం వ్యక్తం చేస్తున్నారు. మా భూములు ఏపీఐఐసీకి అప్పగించాలని చూస్తే మా 84 కుటుంబాలు జీవనాధారం లేక రోడ్డున పడతాయని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మాలాంటి నిరుపేద రైతుల భూముల లాక్కోవడం సమంజసం కాదని వెంటనే మా భూములను ఏపీఐఐసీకి అప్పగించే తంతును ఆపాలని లేదంటే నడిరోడ్డుపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

వైవీయూ విద్యార్థులు రోల్ మోడల్ కావాలి

వైవీయూ, జనవరి 28, ప్రభాతవార్త :

యోగివే మన విశ్వవిద్యాలయంలో చదివిన విద్యార్థులు ఇతర విద్యార్థులకు రోల్ మోడల్‌గా నిలిచేలా మీ కృషి కొనసాగాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. యోగివే మన విశ్వవిద్యాలయంలో పీజీ ప్రథమ సంవత్సర విద్యార్థులకు "ఇండక్షన్ ప్రోగ్రామ్ ను" బుధవారం ఏపీజే అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీ ప్రాంగణంలో నిర్వహించారు. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ చదువు మనల్ని గొప్ప స్థితికి తీసుకెళుతుందన్నారు. తాను 42 ఏళ్ల పాటు విద్యార్థిగా చదువులు కొనసాగిస్తూనే వచ్చానని గతి ఏడాది డేటా సైన్స్ కోర్స్ పూర్తి చేశానని తెలిపారు. విద్యార్థి దశలో పుస్తకాలను జ్ఞానాన్ని అమితంగా ఇష్టపడాలన్నారు. కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో మనకున్న సమయాన్ని మన కలలను నెరవేర్చుకునేందుకు ఉపయోగించుకోవాలన్నారు. ప్రిన్సిపల్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అనేది విద్యార్థులకు ఒక ప్రయోగ వేదిక లాంటిదని, వారు చదువు మాత్రమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసాన్ని వృద్ధి చేసుకొనేదిగా ఉపయోగపడుతుందన్నారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మనోజ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు నైపుణ్యాలను మీ గురువుల నుంచి పొంది సంపూర్ణ విజ్ఞానవంతులుగా తయారవ్వాలని విద్యార్థులకు హితబోధ చేశారు. ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయభారతి ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ కే లలిత మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని వనరులను విద్యార్థుల ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థు శాస్త్రీయ నృత్యం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే సమాజంలో గుర్తింపు

సంబేపల్లి జనవరి 28 ప్రభాతవార్త

సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని, విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినప్పుడే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సంబేపల్లి మండలం మోటకట్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని బీఎస్ పద్మావతికి జాతీయ ఉత్తమ విద్యావేత్త పురస్కారం దక్కిన సందర్భంగా బుధవారం పాఠశాలలో ఆమెకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని దానిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ మాట్లాడుతూ బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన వారికి ఈ పురస్కారాలను అందజేయడం జరుగుతూ ఉందన్నారు. అవార్డుతో పాటు 51 వేల రూపాయలను నగదు బహుమతిగా పొందడం గొప్ప విషయమన్నారు. అనంతరం అతిథులతో పాటు పాఠశాల ఉపాధ్యాయుల బృందం దుశ్యాలవులతో, పూలమాలలతో జ్ఞాపికలను ఇచ్చి బిఎస్ పద్మావతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు ఓబుల్‌రెడ్డి, నిర్మల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీపాండురంగ అవతారంలో భక్తులకు దర్శనం

రామసముద్రం జనవరి 28 ప్రభాతవార్త

రామసముద్రం మండల కేంద్రంలో కొలువైన శ్రీలక్ష్మి జనార్ధన స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వేడుకలు భాగంగా బుదవారం 5 వ రోజు ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథి బటర్, కులశేఖర్ బటర్ ఉదయం శ్రీలక్ష్మి జనార్ధన స్వామి వారిని సుప్రభాత సేవతో మేలుకొలిపి వేదమంత్రాలతో అభిషేకాలు, అర్చనలు, ఉంజల్ సేవ నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించారు. అనంతరం స్వామి వారు పలు రకాలపుష్పాలు, ఆభరణాలతో శ్రీ పాండురంగ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు,స్వామి వారిని చూసేందుకు భక్తులు తండోప తండాలుగా తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారిని భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు సేవ కర్తలు వెంకట స్వామి, నారాయణప్ప జ్ఞాపకార్థం వీరి కుమారులు నిర్వహించారు,రాత్రి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా హరినామ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు.

తిరుమల లడ్డు తయారీలోనూ

కక్కుర్తి పడిన వైసీపీకి భారీ మూల్యం తప్పదు

రాజంపేట, జనవరి 28 ప్రభాతవార్త:

ప్రపంచవ్యాప్తంగా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి భక్తులు అత్యంత పవిత్రంగా భావించే లడ్డు తయారీలోనూ కక్కుర్తి పడిన వైసీపీకి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. లడ్డూ వ్యవహారంలో దేవుని సొమ్ము కాజేసే గజదొంగలకు దేవుని మహిమ, భక్తుల మనోభావాలు ఏం గుర్తొస్తాయనీ ఎద్దేవా చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలు లేకుండా నెయ్యి తయారు చేసినందుకే ప్రజలు మీకు 11 సీట్లు ఇచ్చారని విమర్శించారు. గతంలో తాము ప్రతిపక్షములో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశామని, నాడు టీడీపీ చెప్పినట్టుగానే నేడు సుప్రీం కోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు నిగ్గు తేల్చిందనీ గుర్తు చేశారు.సిట్ నివేదికను కూడా సిగ్గు లేకుండా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీతో స్వామి వారి ప్రసాదాలు తయారు చేశరని సిట్ బట్టబయలు చేసినా సైకో పార్టీకి బుద్ధి రాలేదని ధ్వజమెత్తారు. ఇంటి దగ్గరే తిరుమల సెట్ వేసిన వారికి సిట్ దర్యాప్తు ఏమి అర్థం అవుతుందని విమర్శించారు.మేము ఏ తప్పు చేయలేదన్న వైసీపీ నాయకల ముఠా ఇప్పుడు ఏమి చెబుతారని ప్రశ్నించారు.రసాయనాల ద్వారా నెయ్యి తయారు చేసి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని విరుచుకుపడ్డారు. వైసిపి పాలనలో తిరుమల బ్రష్టు పట్టించేందుకే అధిక ప్రాధాన్యత ఇచ్చారని విరుచుకుపడ్డారు.క్రిస్టియన్ పద్ధతులు పాటించే వైవి సుబ్బారెడ్డి నీ చైర్మన్గా పెట్టి పవిత్ర తిరుమలలో హిందువుల మనోభావాలు దెబ్బ తినేలా వ్యవహరించారనీ విచారం వ్యక్తం చేశారు.వెంకటేశ్వరస్వామి ఆగ్రహం ఎలా ఉంటుందో 24 ఎన్నికల్లో చూశారని,29 ఎన్నికల్లో కూడా కలియుగ దైవం ఆగ్రహం ఎలా ఉంటుందో వైసీపీ పార్టికి తెలిసి వస్తుందన్నారు.

శ్రీ వెంకటేశ్వర మందిరం గోశాలకు 60,000 విలువచేసే మోటార్ వితరణ

బ్రహ్మగారి మటం జనవరి 28 ప్రభాతవార్త :

కడప జిల్లా బద్వేల్ రెవెన్యూ డివిజనల్ బ్రహ్మంగారిమఠం ఆవరణంలోని శ్రీ వెంకటేశ్వర మందిరం గోశాలకు పలువురు దాతల సహాయ సహకారాలతో 60,000/ రూపాయలు విలువచేసే టెక్సమో కంపెనీ మోటార్ ను గోషాలకు వితరణ చేయడం జరిగింది,బుధవారం ఉదయం బ్రహ్మంగారిమఠం లోని వెంకటేశ్వర మందిరం గోశాలలో టెక్సమో కంపెనీ డీలర్ కత్తెర పల్లె శివరామరెడ్డి ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన నూతన మోటర్ ను వార్త జర్నలిస్ట్ వెంకటరమణ, మాజీ ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కే,వి సుబ్బారావు, జొన్నలగడ్డ సుధాకర్, అవాపా సెక్రటరీ సి.వి నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు,ముందుగా మోటార్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, బద్వేల్ పట్టణంలోని పలువురు దాతల సహాయ సహకారాలతో దాదాపు 60, వేల రూపాయలు విలువచేసే మోటర్ స్టార్టర్ మరియు అక్కడ అవసరమైన 300 మీటర్ల పైగా విద్యుత్తు వైరు స్టార్టర్ బాక్సులతో సహా కంపెనీకి సంబంధించిన పరికరాలతో తయారుచేసి ఏర్పాటు చేయడం జరిగింది, ముఖ్యంగా అక్కడ గోశాలలో దాదాపు 20 గోవులు ఉన్నాయి కొండ ప్రాంతంలో నీటి సమస్య రావడంతో గోవులకు నీటి కొరత ఉండడం చాలా ఇబ్బందికరంగా ఉందని గూశాల యజమాని శ్రీనివాసులు పేర్కొన్నారు,గత రెండు నెలల నుండి వార్త జాతీయ దినపత్రిక బద్వేల్ అర్బన్ రిపోర్టర్ వ్నల్లకొండు వెంకటరమణను గోశాలకు మోటర్ అవసరం ఉంది గోవులు నీళ్లు తాగడానికి ఇబ్బందిగా ఉందని తెలియజేసిన వెంటనే వార్త జర్నలిస్ట్ రమణకు బద్వేల్ ప్రాంతంలో ఉన్నటువంటి పలువురు దాతల సహాయ సహకారాలతో విరాళాలు సేకరించి నూతన మోటార్ను గోషాలకు ఏర్పాటు చేయడం పట్ల గోశాల నిర్వాహకులు మీసాల శ్రీనివాసులు మోటార్ కు సహకరించిన దాతలు అందరికీ కూడా వారి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, అనంతరం గోశాల వద్దకు విచ్చేసిన పలువురిని సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది, నిరంతరాయంగా గోవులకు సేవ చేస్తున్న శ్రీనివాసులు దంపతులను వార్త జర్నలిస్ట్ రమణ మరియు పలువురు వారి ఇరువురిని శాలవాలతో సత్కరించి వార్త డైరీ వార్త నూతన క్యాలెండర్ వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొలిశెట్టి సుబ్రహ్మణ్యం తో పాటు పలువురు పాల్గొన్నారు.

మానవత్వంతో మా జీవనాధారాన్ని కాపాడండి కలెక్టర్ సారూ

ప్రొద్దుటూరు జనవరి 28 ప్రభాతవార్త

గత 30 సంవత్సరాలుగా నంగనూరు పల్లెలో పశువుల పాక వేసుకొని తాము పాడి పశువులతో జీవనం కొనసాగిస్తున్నామని మానవత్వంతో తమ జీవనాధారాన్ని కాపాడాలని నంగనూరు పల్లె గ్రామ పాడి రైతులు మేకల పెద్ద నాగయ్య, వెంకటసుబ్బమ్మలు మొరపెట్టుకుంటున్నారు. ప్రొద్దుటూరు మండలంలోని నంగునూరు పల్లె గ్రామంలో గత 30 ఏళ్లుగా గ్రామంలోని ప్రభుత్వ భూమికి ఆనుకొని ఉన్న స్థలంలో పశువులపాక వేసుకొని అందులో పాడి పశువులకు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ స్థలము అంగన్వాడి కేంద్రాన్ని పశువుల పాకాకు అనుకుని కాంపౌండ్ గోడను నిర్మిస్తున్నారని తెలిపారు. అలా కాంపౌండ్ గోడ పశువుల పాకకు పశువులు పోవడానికి దారి లేకుండా నిర్మిస్తే పశువులు ఎలా పోతాయని అన్నారు. కేవలం కక్షపూరితంగానే అంగన్వాడి సూపర్వైజర్ ఈ కాంపౌండ్ గోడలు నిర్మిస్తున్నారని వాపోయారు. మా మా పాడి పశువులకు చుట్టుప్రక్కల ఎలాంటి దారి లేదన్నారు. కావున జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు మానవత్వంతో ఆలోచన చేసి తమ జీవనాధారమైన పాడి పశువుల పాకకు పశువులు పోయేంత దారి వదిలి తమ జీవనాధారాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రూప్-2కు ఎన్నికైన ఎద్దుల మురళీధర్ రెడ్డి

పులివెందుల, జనవరి 28 ప్రభాత వార్త :

ఈ రోజు విడుదలైన ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 ఫలితాలలో వేముల మండలం గొల్లలగూడూరు గ్రామానికి చెందిన మురళీధర్ రెడ్డి గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. ఎద్దుల జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు మురళీధర్ రెడ్డి మురళిధర్ రెడ్డి మాట్లాడుతూ విజయవాడలోని సెక్రటేరియట్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ)గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన మురళీధర్‌రెడ్డి పోటీ పరీక్షలో విజయం సాధించడం యువతకు ఆదర్శంగా నిలుస్తోందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఆయన విజయం సందర్భంగా తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మదనపల్లె క్రైమ్, జనవరి 28 ప్రభాతవార్త.

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఒకటవ పట్టణ సీఐ మహమ్మద్ రఫీ సూచించారు. బుధవారం పట్టణంలోని హోప్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు పెచ్చుమీరుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమవుతుందని, వీటికి వీలైనంత దూరంగా ఉండాలన్నారు. అనవసరమైన లింకులను క్లిక్ చేయరాదని, అనుకోకుండా ఏమైనా సైబర్ నేరాలు జరిగితే 1030 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. అత్యవసర సమయాలలో దయల్ 100, 112 సేవలు వినియోగించుకోవాలన్నారు. సైబర్ నేరాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేయరాదని, విద్యార్థి దశలో చెడువ్యసనాలకు అలవాటుపడితే జీవితం దుర్భరంగా మారుతుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సూచనలు పాటించి క్రమశిక్షణగా ఉంటూ ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రఘు, శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పెంపకంపై రైతులకు శిక్షణా

గాలివీడు, జనవరి 28 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పండ్ల మొక్కల పెంపకంపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ డైరెక్టర్ బానూజ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో సేట్రీ ఫౌండేషన , రెడ్స్ సంస్థల సహకారంతో 71 మంది రైతులకు 42 వేల పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే గాలివీడు మండలంలో శ్రీ దరిణి ఎఫ్‌పీఓను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. రెడ్స్ సంస్థ కడప, అన్నమయ్య జిల్లాల్లో బాలకార్మిక నిర్మూలన, బాల్యవివాహాల నివారణ కోసం పనిచేస్తోందని ఆమె వివరించారు. ఈ సందర్భంగా సేట్రీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ అరుణ్ మాట్లాడుతూ మామిడి చీనీ నిమ్మ మొక్కలను సరైన విధంగా ఎలకత్తరించడం (ప్రూనింగ్)పై రైతులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం రైతులందరికీ కటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్, ఉద్యానవన అధికారిణి సింధూరి, మైనర్ ఇరిగేషన్ ప్రతినిధి వినోద్‌కుమార్, రెడ్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజశేఖర్, సంస్థ ప్రతినిధులు భారతి, మల్లికా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను జయవంతం చేయండి